మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్/న్యాల్‌కల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పండగలు ప్రశాంతంగా జరుపుకునేందుకు ఎవరికి వారు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉంటుందని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ శని, హద్నూర్ ఎస్‌ఐ కె వినయ్‌కుమార్‌లు వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో నిర్వహించుకునే వినాయక చవితి నవరాత్రులు శాంతియుతంగా జరుపుకునేందుకు, విగ్రహాలను ప్రతిష్ఠించుకునేందుకు మండపాల ఏర్పాటుకు పోలీసు వారి లింక్ ద్వార పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పాటించాల్సిన నియమనిబంధనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వినాయకుడిని ఎక్కడ ప్రతిష్ఠించుకుంటున్నది, ఏ రోజు, ఎక్కడ, ఏ సమయంలో నిమజ్జనం చేస్తారో ముందుగానే పేర్కొనాల్సి ఉంటుందని, మండపాల వద్ద రాత్రిళ్ల ఒకరిద్దరు నిర్వాహకులు బసచే యాలని సూచించారు. రాత్రి 10 తరువాత సౌండ్‌లను ఉపయోగించకూడదన్నారు. మండపంలో ఏర్పాటు చేసుకున్న గణేషుల మూలంగా ఏ ఒక్కరికి ఇబ్బందులు, సమస్యలు కలగకుంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే డయల్ 100కు సమాచారంఅందించాలని ఎస్పీ సూచించారు.

## మీ కష్టాన్ని వృథా కానివ్వకండి : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈనెల 28న నిర్వహించ తలపెట్టిన ప్రిలిమినరీ పరీక్షలో మీ కష్టాన్ని వృథా కానివ్వకండి అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అల్ ది బెస్టు చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు ఉద్యోగాల భర్తీ కోసం మూడు మార్లు మెగా నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. రెండు నోటిషికేషన్ల ద్వారా పెద్ద సంఖ్యలో ఎస్ఐలు, కానిస్టేబుల్ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత నోటిఫికేషన్ ద్వారా భారీగా పోలీసు ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఈనెల 28న నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను ఏకాగ్రతతో రాసి మంచి మార్కులతో అర్హత సాధించాలని అకాంక్షించారు. పోలీసే కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం సిద్దిపేట జిల్లాలో ఉచిత శిక్షణ ఇప్పించామన్నారు. ఉద్యోగమనే కలను నెరవేర్చకోవడానికి అభ్యర్థులు పడిన కృష్టాన్ని వృథా పోనివ్వకుండా ప్రతి ఒక్కరూ అత్మవిశ్వాసంతో పరీక్ష రాసి తల్లిదండ్రుల అశయాలను నెరవేర్చాలన్నారు.



పిఆర్‌టియు సభ్యత్వం అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

## పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్సీ

**మర్కుక్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయుల సమస్యలు పిఆర్‌టియు సంఘంతోనే పరిష్కారం అవుతాయని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారెడ్డి, తుమ్మ కుమార్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు శశిధర్‌శర్మ సమక్షంలో శాసనమండలి సభ్యుడు రఘోత్తంరెడ్డి 2022 సంవత్సరానికి సంబంధించి పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదును ఆయన చేతులమీదుగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్‌టియు మాత్రమే అని, 317 సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఇతర సమస్యలు కొలిక్కి రాగానే ఈ సంవత్సరమే పదోన్నతులు, బదిలీలు జరుగుతాయని, ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం సమన్వయంతో కృషి చేసే సంఘం పిఆర్‌టియు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.తిరుపతిరెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రావు, ఎన్.లక్ష్మినారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి.షాబొద్దీన్, మండల అసోసియేట్ అధ్యక్షుడు శ్రీధర్, సీనియర్ నాయకులు జైపాల్, పాములపర్తి పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పిఆర్‌టియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిజికల్ ఫిట్నెస్ కోసమే పరేడ్ నిర్వహణ సీపీ ఎన్.శ్వేత



పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ శ్వేత

**చిన్నకోడూరు, అగస్టు 27, ప్రభాతవార్త :** ఫిజికల్ ఫిట్నెస్, ఆరోగ్య పరిరక్షణకు ప్రతి వారం పరేడ్ నిర్వహించడం జరుగుతుందని సీపీ ఎన్.శ్వేత అన్నారు. మండల పరిధిలోని పెద్దకోడూరు గ్రామ శివారులో గల సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో జిల్లాలోని సివిల్, అర్మ్డ్ రిజర్వ్ పోలీసు, హోంగార్డు, సిబ్బందికి శనివారం నిర్వహించిన వీక్లీ పరేడ్ కార్యక్రమంలో అమె పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమె మాట్లాడుతూ ప్రతి రోజు 30 నిమిషాలు వాకింగ్ లేదా రన్నింగ్ విధిగా చేయాలన్నారు. వీక్లీ పరేడ్ పోలీసు అధికారులకు, సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు అరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందన్నారు. సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం చాలా ముఖ్యమన్నారు. మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. ఫిట్నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రమ శిక్షణతో విధులు నిర్వహించి జిల్లాకు, తెలంగాణ పోలీసు శాఖకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్, ఆర్ఎ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్ర బోస్, సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్‌కుమార్, సీఐలు రవికుమార్, బిక్షపతి, భానుప్రసాద్, జానకీరామ్‌రెడ్డి, మహిళ ఎస్ఐ స్రవంతి, చిన్నకోడూరు ఎస్ఐ శివానందం, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



మల్లన్నసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**తొగుట, అగస్టు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్‌లో నిర్మించిన మల్లన్నసాగర్ ప్రాజెక్టును శనివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ సందర్శించారు. మల్లన్నసాగర్ ప్రాంతాన్ని అయన కలియ తిరిగారు. ముందుగా అదనపు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట అర్డీఓ అనంతరెడ్డితో కలిసి మల్లన్నసాగర్ సొరంగ మార్గం, పంప్ హౌస్‌ను పరిశీలించారు. అక్కడి ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలను వివరించారు. మల్లన్నసాగర్ ఈఈతో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం ప్రారంభం నుఏంచి మల్లన్న సాగర్ వరకు ఎంత ఎత్తుకు నీటిని ఎత్తిపోసే విధానం, మోటార్లు పని చేసే విధానను వివరించారు. తర్వాత మల్లన్నసాగర్‌లోకి నీరు ఎత్తిపోసే ప్రాంతాన్ని పరిశీలించారు. అయన వెంట ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

-హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ అన్నారు. శనివారం రోజున సిద్దిపేట పోలీస్ కమిష నర్ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిఎస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సీష్ మాట్లాడుతూ వచ్చే నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని, గణేష్ వేడుకల్లో అన్ని మతాల ప్రజలు గొడవలు, అల్లర్లు జరగకుండా చూసుకోవడంతో పాటు అన్ని మతాల వారు సామరస్యంగా ఉండాలని వేడుకల్లో డీజేలు ఎట్టిపరిస్థితిలో అనుమతిచ్చేది లేదని శాంతి భద్రత విషయంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ పాల్గొన్నారు.

## దళితుల్లో వెలుగులు నింపడానికే

# దళితబంధు

### సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలువాలి

### ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర జనరల్ మేనేజర్ ఆనంద్‌కుమార్



దళితబంధు పథకంతో లబ్దిపొంది వ్యాపారం చేస్తున్న దుకాణాలను పరిశీలిస్తున్న ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర జీఎం ఆనంద్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దళితుల కుటుంబాలలో వెలుగులు నింపడానికే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దళితబంధు పథకం అమలు చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ బి.ఆనంద్‌కుమార్ అన్నారు. జిల్లాలో ఆయన శనివారం పర్యటించి దళితబంధు పథకంలో మంజూరైన దుకాణాలను జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఎస్.బి.రామాచార్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితబంధు పథకం లబ్దిదారులు తమ తమ యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు రావాలన్నారు. దళితబంధు గొప్ప పథకమని నిరుపేద దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు దుకాణాలను, వాహనాలను మంచి నడిపించుకుంటూ అర్థికంగా ముందుకు వచ్చి ఇతరులకు అదర్శంగా నిలువాలన్నారు. సిఎం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకం దేశంలో ఎక్కడ లేదన్నారు. దళితుల అర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటుందన్నారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో దళితబంధు పథకంలో మంజూరు చేసిన కార్లు, ట్రాక్టర్లు, గూడ్స్ వెహికల్స్ , అటోలను పరిశీలించారు. జిల్లాలో దళితబంధు పథకం అమలు, లబ్ధిదారులు లబ్దిపొందుతున్న తీరుచాల బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. అయన వెంట ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఎస్.బి. రామాచార్య, అమీన భాను, మెప్మా టిఎంసి సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

# కొత్త క్రషర్లకు అనుమతులు వద్దు

### ఉద్రిక్తంగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ.. గ్రామస్థులపై పోలీసుల లాఠీచార్జి



గ్రామస్థులపై లాఠీచార్జి చేస్తున్న పోలీసుల దృశ్యం

**జిన్నారం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో క్వారీ క్రషర్ ఏర్పాటుపై శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ఉద్రిక్తంగా మారింది. గ్రామంలో క్రషర్ల ఏర్పాటుకు అడ్డుకుంటామని గతంలోనే గ్రామస్థులు హెచ్చరించిన విషయం పాఠకులకు విధితమే. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారి కుమార్ పటాక్‌ల ఆధ్వర్యంలో అధికారులు సర్వేనంబర్ 286లో క్వారీ క్రషర్‌ను ఏర్పాటు చేసేందుకై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దంటూ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో పోలీసులు, ప్రజల మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. పోలీసులు గ్రామస్థులపై లాఠీ ఎత్తడంతో సమావేశ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. ఉద్రిక్త పరిస్థితుల్లోనే అధికారులు ప్రజాప్రాయ సేకరణ నిర్వహించారు. క్రషర్ వద్దంటూ గ్రామస్థులు ఖరాకండిగా పేర్కొన్నారు. క్రషర్ ఏర్పాటుతో కలిగే కష్టనష్టాలపై వివరించారు.

**ఊట్ల గ్రామంలో అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు**

మండలంలోని ఊట్ల గ్రామ పరిధిలోని 829 సర్వే నంబరులో కొత్త క్రషర్‌కు అనుమతులు ఇవ్వరాదని గ్రామస్థులు ఆందోళనకు పూనుకొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా రెవన్యూ అధికారి నగేష్‌లను అడ్డుకుని, కొత్త క్రషర్ ఏర్పాటు కోసం నిర్వహించే ప్రజాభిప్రాయ సేవకరణకై వేసిన టెంట్లను కూల్చేని అమర్చిన కుర్చీలను విరగొట్టారు. పోలీసులు, గ్రామస్థుల మధ్య ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో అధికారులు చేసేదేమి లేక అక్కడి నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, వైస్ ఎంపిపి గంగు రమేష్, నాయకులు, ప్రజా ప్రతినిధులు కొరివి ఆంజనేయులు, రామమల్లేష్, రేఖ కృష్ణ,సంతోష మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రామకృష్ణ, అధికారులు డిఎస్‌పి భీమ్‌రెడ్డి, తహసీల్దార్ దశరత్, సిఐలు వేణుగోపాల్, వేణుకుమార్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ వినాయక్‌రెడ్డి, పిసిబి, రెవిన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ రోహిణి ప్రయదర్శిని**

**మెదక్ అర్బన్, ఆగస్టు27 ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాలు సమిష్టిగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసుల సలహాలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రయదర్శిని అన్నారు. శనివారం మండపాల నిర్వాహకులు, వివిధ సంఘాల నాయకులు, వివిధ మత పెద్దలకు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ జిల్లా ప్రజలు వినాయక ఉత్సవాలను సమిష్టిగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు ఏదైనా సమస్య వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు కానీ, డయల్ 100కు కానీ సమాచారం అందిస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వినాయకుడిని ప్రతిష్ఠించాలనుకునే వారు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని, అలాగే విద్యుత్ శాఖ వారి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద ముగ్గురు వాలంటీర్లు తప్పకుండా కాపలా ఉండాలని, గణేష్ మండపాలను మంచి నాణ్యత కలిగిన వస్తువులతో ఏర్పాటు చేయాలన్నారు. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఉండకూదన్నారు. వినాయక విగ్రహాల కమిటీ మెంబర్లు పేర్లు, అడ్రస్, సెల్‌ఫోన్ నెంబర్లు పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని, డీజేలకు అనుమతి లేదని, మద్యం సేవించి మండపాల వైపు రాకూడదని, రెచ్చగొట్టే పోస్టర్లు గానీ, కరపత్రాలు కానీ పంచకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అవనసరపు వదంతులను, పుకార్లను నమ్మవద్దని, వినరగహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. పోలీసులు సూచించిన నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే వినాయక విగ్రహాల కమిటీ మెంబర్లు, నిర్వాహకులు, సంబంధిత వ్యక్తులు పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవతారన్న విషయాన్ని గమనించాలన్నారు.

## 29న హలో విద్యార్థి.. ఛలో కలెక్టరేట్

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్**



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్

**కొల్చారం, ఆగస్టు27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మరిచిపోయిందని, విద్యారంగాన్ని పూర్తిగా తుంగలోకి తొక్కుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులతో జగన్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి ఉంటుందని, మెదక్ జిల్లాలో కూడా కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా పనిచేస్తున్నాయని, ఇప్పటి వరకు కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని, వెంటనే ప్రతి విద్యార్థికి రూ.250 కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహనన భోజనం ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ప్రతి హాస్టల్‌లో పౌష్టికాహారం అందించపోవడం వల్లే ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క ప్రెస్ మీట్‌లో కూడా విద్యార్థులు భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడలేదని వారు అన్నారు. పెంచిన బస్ పాస్ ఛార్జీలు తగ్గించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మెదక్ జిల్లాలో లేని విద్యా సంస్థలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వేణు, విద్యా ర్థులు, మధు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు27, ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డలోని తెలంగాణ గురుకుల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) కళాశాలలో 2022,23 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ సిఈసి,ఎంఈసి ,ఎంపిసిలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటలకు వొరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.

# తెలంగాణ వచ్చాకే అర్హులందరికీ ఆసరా పింఛన్లు

- 50 లక్షల మందికి ఆసరా పింఛన్లు
- చేనేత కార్మికుడు మృతి చెందితే రూ.5 లక్షల బీమా
- ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూం ఇల్లు

మంత్రి తన్నీరు హరీష్ రావు



ఆసరా పింఛన్లను పేదలకు అందిస్తున్న మంత్రి హరీష్ రావు, పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

**దుబ్బాక, అగస్ట్ 27, ప్రభాత వార్త:** ఇవాళ చాలా మంచి రోజు నెలనెలా రూ.2016 ఆసరా పింఛన్లు పంపిణీ చేసుకొవాడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో రజినీకాంత్ ఫంక్షన్ హాల్‌లో దుబ్బాకలో 1804 మంది లబ్దిదారులకు నూతన ఆసరా పింఛన్లతో పాటుగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీలు ఫారుఖ్ హుస్సెన్, యాదవరెడ్డి, జడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మల, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలో 816, మండల పరిధిలోని 988 మందికి ఆసరా పింఛన్లను అందించిన ఘనంత ఒక సీఎం కేసీఆర్‌కే ఉందన్నారు. గత టీడీపీ హయాంలో రూ.50 అందించగా, కాంగ్రెస్ హయాంలో రూ.200 అందించే వారని ఈ పింఛన్లు కూడా అందే వరకు ఉంటారో చస్తారో తెలిసేది కాదని గత ప్రభుత్వాల తీరును విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.2016 ఆసరా పెంఛన్లను అందిస్తూ ప్రతి ఇంటికి పేదకొడుకుగా సిఎం కేసీఆర్ నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మందికి ఆసరా పింఛన్లను అందించడం జరుగుతుందని అందులో దుబ్బాక నియోజకవర్గానికి 50 వేల మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఇంకా మిగిలిన అర్హులైన వారందరికి ఇస్తామన్నారు. ఈ నెల నుండి చేనేత కార్మికుడు మృతి చెందితే రూ.5 లక్షల భీమా వర్తించేలా తెలంగాణ సర్కార్ ఆమోదించిందన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి కొత్తగా 6 వేల ఆసరా పింఛన్ల ప్రతీ పేదవారనై అర్హులకు అందేలా చూస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమాని సాగు, త్రాగు నీటి గోస పోయిందన్నారు. కూడవెల్లి వాగు జీవ నదిగా మారుతుందన్నారు. 15 రోజుల్లో దుబ్బాక 100 పడకల ఆస్పత్రిలో డయాలసిస్ వైద్య సేవలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రిలో న్యూ బార్న్ స్టెబిలైజేష సెంటరు ప్రారంభిస్తామన్నారు. భూంపల్లిలో రూ. 1.56 కోట్లతో నూతన పీహెచ్‌సీ మంజూరి చేశామని తెలిపారు. త్వారలో దుబ్బాక జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్, డబుల్ బెడ్ రూం ఇండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్ గౌడ్, పిఏసీఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, నాయకులు బక్కి వెంకటయ్య, డిఆర్‌డిఏ పిడి గోపాల్ రావు, మున్సిపల్ కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మ, తహశీల్దార్ సలీం, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులనే వినియోగించాలి

### బీఐఎస్ అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న బీఐఎస్ అధికారులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏదేని వస్తువు కొనేముందు భారతీయ ప్రమాణముల బ్యూరో నిర్ధారించిన ఐఎస్ఐ ముద్రను తప్పనిసరిగా చూడా లని..అది ఉంటేనే కొనాలని బీఐఎస్ అదికారులు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఉన్నతాధికారులకు బీఐఎస్ అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త దిలీప్ ఛాతర్, స్టాండర్డ్ ప్రమోషన్ అఫీసర్ అభిసాయిలు జిల్లా అధికారులకు భారతీయ ప్రమాణాలు, నాణ్యతా పరీక్షలు తదితరాలపై అవగాహన కల్పించారు. భారతీయ ప్రమాణములు బ్యూరో ఇప్పటీ వరకు దాదాపు 20 వేల ఉత్పత్తులకు ఐఎస్ఐ మార్కును కేటాయించిందని.. నిత్య జీవితంలో ప్రతి రోజు వాడే వస్తువులు, గృహోపకరణాలు అన్నింటికీ నిర్దేశిత ప్రమాణాలున్నాయని తెలిపారు. బీఐఎస్ లైసెన్స్ పొందిన ఉత్పత్తులను కొనడం ద్వారా నాణ్యతతో పాటు భద్రత కూడా దక్కుతుందన్నారు. ఐఎస్ఐ ముద్ర ఉన్నవే కొనేలా అదేశాలు ఇవ్వాలని సూచించారు. హాల్ మార్కింగ్ ఉన్న అభరణాలను మాత్రమే కొనాలన్నారు. కార్యక్రమంలో డిఅర్వో చెన్నయ్య, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సర్కార్ మాటలు నమొద్దు : మంత్రి హరీష్‌రావు




మిరుదొడ్డిలో అసరా పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**మిరుదొడ్డి/తొగుట, అగస్టు 27, ప్రభాతవార్త :** రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ సంపద పెంచి పేద లకు పంచాలనే నాయకుడని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తొగుట మం డల కేంద్రంలో శనివారం ఎంపి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎమ్మెల్సీలు ఫారూఖ్‌హు స్సేన్, యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌తో కలిసి నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తొగుట మండలంలో ఇప్పటికే 7009 పిం ఛన్లు ఉండగా అదనంగా 853 మందికి పింఛన్లు అం దించడం జరుగుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రా లలో ఎక్కడా ఇలాంటి అసరా పింఛన్లు లేవన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో సైతం కేవలం రూ.500 నుంచి రూ.600 మాత్రమే పిం ఛన్లు ఇస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మాట లు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం చేయి దాటవన్నారు. ఢిల్లీ బిజెపి ప్రభుత్వం ఉచితాలు బంద్ చేయాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. అధికారంలోకి రాగానే 57 యేండ్లు నిండిన అర్హులకు పింఛన్లు ఇస్తా మని చెప్పిన హామీని సిఎం కెసిఅర్ అమలు చేస్తు న్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అర్‌కె.కృష్ణరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వివిధ గ్రామాల సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో..**

ఉచితాలు బంద్ చేయాలని చెబుతున్న బిజెపి ప్రభు త్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బంద్ చేయాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో శనివారం అయన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మిరుదొడ్డి మండలంలో ఇప్పటికే 10,041 పింఛన్ దారులు ఉండగా అదనం గా 1103 మంది అర్హులను నూతనంగా గుర్తించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుక వచ్చి 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందన్నా రు. బడా బడా పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడి దారులకు ఓ వైపు 10 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం మాఫీ చేస్తూ మరో వైపు ఉచితాలు వద్దని రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వానివన్నీ పచ్చి అబద్దాలు..జూటా మాటలు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు గల గల పారుతుం టే బిజెపి నాయకులకు కనబడడం లేదని ప్రశ్నిం చారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ తదితరులు మాట్లాడా రు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల సాయిలు, జడ్పీటిసి లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ పోలీసురాజులు, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, అత్మకమిటీ చైర్మన్ నమిలే భాస్కరాచారి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, డిఆర్డీఏ పిడి కొండలరావు, ఎంపి డిఓ రాజిరెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## కోలాహలంగా హనుమాన్ ఆలయాలు

### ప్రత్యేక పూజలు, అన్నదానాలు

**పాపన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ముగింపును పురష్కరించుకుని శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లోని హను మాన్ ఆలయాల్లో భక్తుల కోలాహలం నెలకొంది. తెల్లవారు జాము ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ ఆంజనేయస్వామికి అభిషేకం, చందన లేపనం చేసి రంగు రంగు పూలు, తమలపాకులతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు(అన్నదానం) అందచే శారు. కార్యక్రమాల్లో పాపన్నపేట సర్పంచ్ గురుమూర్తిగౌడ్, నాయకు లు నరేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, భూమారెడ్డి, రవీందరర్‌గౌడ్, సత్యాగౌడ్, శ్రీనివాస, మహేందర్‌గౌడ్, రాములు, సత్యానారాయణ, శెట్టిశ్రీకాం తప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం




పరీక్షలు చేస్తున్న డాక్టర్

**నిజాంపేట, ఆగస్టు27 ప్రభాతవార్త:** బీపీ, షుగర్ సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న పేదల కోసం గ్రామ సర్పంచి చంద్రర్ధిని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మల్లారెడ్డి హాస్పిటల్ బృందం. నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శని వారం సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచి మంగలిపల్లి చంద్రవర్ధిని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు హరికృష్ణ, సర్పంచి చంద్రవర్ధినిలు మాట్లాడుతూ బీపీ, షుగర్, జ్వరం ఇతరాత్ర వ్యాధులకు సంబంధించి 138 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా 16 వేల విలువైన మందులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే వ్యాధి తీవ్ర ఎక్కువగా ఉన్నవారికి సూరారం బ్రాంచీలో ఉచితంగా శస్త్ర చికిత్స లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వైష్ణవ్, చరణ్, హారిక, పంచాయితీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

## హనుమకొండ సభకు తరలి వెళ్లిన నాయకులు



సభకు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

**పెద్దశంకరంపేట, ఆగస్టు27 ప్రభాతవార్త:** హనుమకొండలో నిర్వహి స్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమా ర్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర మూడవ విడత ముగింపు బహి రంగ సభకు శనివారం పెద్దశంకరంపేట మండల బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ బహిరంగ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతున్నారని అన్నారు. మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, బూర్గుపల్లి మాజీ సర్పంచి కాశీరాం, మండల బీజేపీ నా యకులు దమ్ము సాయిలు తదితరులు తరలి వెళ్లారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ఎన్ఎసిల అందజేత

**సదాశివపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సదా శివపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న లబ్దిదారులకు 951000 రూపాయల విలువైన చెక్కులను టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు చింత ప్రభాకర్ చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కంది ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, సమ్మియోద్దిన్, ముభిన్, మోహియొద్దిన్, నల్ల సత్యం గౌడ్, చౌదరి ప్రకాష్, ఆకుల శివకుమార్, జున్ను, వాజీద్‌బాబా, శ్రీధర్‌రెడ్డి, ప్రదీప్‌జైన్, కోదూరు అంజయ్య, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## 118 మందికి ఆసరా పెన్షన్లు పంపిణీ



ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపిటిసి సత్యనారాయణ

**సదాశివపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ గ్రామానికి నూతనంగా 118మందికి ఆసరా ఫించన్లు మంజూరు చేయడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తూ గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతూ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతప్రభాకర్ సహాయ సహకా రాలతో గ్రామాన్ని అభివృద్ది బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ళ అమరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కావేలి మోతిసింగ్, వార్డు సభ్యులు గురురాజుస్వామి, బాగన్న యాధగౌడ్, కవిత, తుల్జరాము, రాములు, ప్రభు, రాందాస్, భీమ్ రావ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

సదాశివపేట పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పొడిశెట్టి మల్లికార్జున్ కడుపు నొప్పితో బాదపడుతూండగా ఆపరేషన్ నిమిత్తం కొరకు శనివారం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు చింతప్ర భాకర్ సహకారంతో లబ్దిదారునికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అం దజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యం పవన్‌కుమార్, రాజు, రఘు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్ఐ తారాసింగ్

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఏఎస్ఐ తారాసింగ్

**కొల్చారం, ఆగస్టు27 ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొల్చారం ఏఎస్ఐ తారాసింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని బాబా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ తారాసింగ్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు మండప నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని పేర్కొన్నారు. రోడ్ల పైన గానీ, వివాదాస్పద స్థలంలో గానీ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల అనుమతితో మండపాల వద్ద విద్యు త్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు తమ పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్లను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వెలరేగే విధంగా ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. వినాయక నిమజ్జ నాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు పూర్తి చేసుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



గొర్రె వెంకట్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు

**శివ్వంపేట, ఆగస్టు27 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ నూతన చైర్మన్‌గా నియామకమైన శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డిని ప్రభుత్వం నియమించిన విష యం తెలిసిందే. శనివారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఆయ నను అభినందించారు. నర్సాపూర్ శాసన సభ్యులు మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మె దక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలతో పాటు శివ్వంపేట మండల పరిషత్ అధ్య క్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, శివ్వంపేట జెడ్పీటీ సభ్యులు మహేష్‌గుప్త, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అభిన ందించిన వారిలో ఉన్నారు. పార్టీ కోసం గొర్రె వెంకట్‌రెడ్డి అహర్నిషలు కృషి చేశారని వారు అంటున్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతనంగా నియా కమైన గొర్రె వెంకట్‌రెడ్డి సుపరిచితుడని ప్రజలు అంటున్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డిని రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన వృద్ధాప్య ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ

**ఝరాసంగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బర్ధిపూర్, ఎల్గోయి, పొట్టిపల్లి గ్రామాలలో శుక్రవారం నూతన వృద్ధాప్య ఆసరా పెన్షన్ కార్డులను జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, రైతు సమన్వయ అధ్యక్షులు సుభాష్‌రావు, సర్పంచులు శివలక్ష్మి కృష్ణ, ఓంప్రకాష్‌పాటిల్, ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, రాజు, గౌసోద్దిన్, పిఎసిఎస్ చైర్మన్ గౌసోద్దిన్, టిఆర్ఎస్ నాయకులు సిద్దన్నపాటిల్, నర్సన్నపాటిల్, ఎజాజ్‌బాబా, ఇజ్రాయిల్‌బాబి, విష్ణు పార్టీ అధ్యక్షులు, పాండు, శంత్‌కుమార్, బాల్‌రాజ్, దేవిపుత్ర, ఎపిడివో సుజాత, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, ధన్‌రాజ్, ఇందిరా, అధికారులు పాల్గొన్నారు.



ఆసరా పెన్షన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్, రాజిరెడ్డి తదితరులు

## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నర్సాపూర్‌లో అభివృద్ధి శూన్యం

**-టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, ఆగస్టు 27 .ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వ 8 సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని కాంగ్రెస్ టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి లు పేర్కొన్నారు.శనివారం నాడు నర్సాపూర్ ఎంపిపి కార్యాలయంలో విలేక రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడాడుతూ నర్సాపూర్ నియోజక వర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాయాంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కాగా కొందరు నాయకులు నర్సాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేరని బయట నుండి నాయకులు వస్తారని గ్లోబుల్ ప్రచారం చేస్తున్నారన్నారు. కాగా ఇక్కడ నాయకులు బలంగా ఉన్నారని అన్నారు.వారిని బలహీన పరచడానికి ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మేరకు ఎవ్వరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు.కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని మూడు సార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా పదవులు చేపట్టారని అటువంటి పార్టీకి వెన్నుపోటు పొడిచి టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.దీంతో పార్టీ మారిన సునీతాలక్ష్మారెడ్డి ని. అభివృద్ధిచేయని ఎమ్మెల్యేను నర్సాపూర్ నియోజక వర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.ఈ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారిని చైతన్య పరిచి కాంగ్రెస్‌పార్టీని భలోపేతం చేస్తామన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వేరే ఎవరో వస్తున్నట్లు చేస్తున్న ప్రచారంలో ఎటువంటి నిజం లేదన్నారు.నర్సా పూర్‌నియో జకవర్గంలో కాంగ్రెసన పార్టీ బలం అదేవిదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడిన వారికి టికెట్ ఇచ్చిపోటీ చేయిస్తుందన్నారు.ఈ మేరకు అధిష్టానం ఎవ్వరికి టికెటన ఇచ్చిన ఆ అభ్యర్థి గెలుపుకోసం లందరం కృషి చేస్తామని పేర్కొంటు వచ్చె అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపెట్టి విజయం సాధిస్తామన్న ధీమాను వారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోటిపిసిసి అధికార ప్రతినిధి ఆంజ నేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,పిషర్ మెన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మల్లేషం,ఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, ఆ యా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేషం,మల్లేషంగౌడ్, సుదర్శన్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రావు,నారాయణరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు లు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుండరీకం, శ్రీశైలంయాదవ్, రాధా కృష్ణాగౌడ్, మల్లేష్‌యాదవ్, లింగం అజ్మత్, రశీద్, ఆనంద్, రామాగౌడ్, భాషాబాయ్, దాడిగె నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జలహనుమాన్ ఆలయంలోశ్రావణమాస పూజలు, అన్నదానం

**నర్సాపూర్,అగస్టు 27, ప్రభాతవార్త:** శ్రావణమాసం చివరి రోజు శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోశ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుదాకర్‌చారి అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది, ఈమేరకు అన్నదానం, పూజా కార్యక్రమాలు అన్నదాతలు జిన్నారం కు చెందిన అనంద్‌చారి దంపతులు, బాల్‌రెడ్డి దంపతుల అధ్వర్యంలో భక్తి శ్రద్దలతో జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి అబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు ఆనంద్‌చారి దంపతులు, బాల్‌రెడ్డి దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,అన్నదాతలు అనంద్‌చారి దంపతులు, బాల్‌రెడ్డి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




జలహనుమాన్ ఆలయంలో శ్రావణమాస పూజలు చేస్తున్న భక్తులు



తల్లి బిడ్డా క్షేమంగా ఉన్న దృశ్యం

## 108 లోనే ప్రసవం

**కొల్చారం, ఆగస్టు27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన పి. రజితకు శనివారం పురిటి నొప్పులు రావడంతో వెంటనే కుటుంబీకులు 108కు ఫోన్ చేశారు. వెంటనే గ్రామానికి 108 వచ్చి అధిక పురటి నొప్పులతో బాధ పడుతున్న రజితకు 108 సిబ్బంది ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) రాజు డెలివరీ చేయడం జరిగింది. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నారు. వారిద్దరినీ జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఎంటీ వెంట పైలట్ శ్రీనివాస్ ఉన్నారు.

## వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**వెల్దుర్తి, ఆగస్టు27 ప్రభాతవార్త:** గత 34 రోజుల నుండి వీఆర్ ఏలు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమ స్యలను పరిష్కరించాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి వెంటనే పేస్కేల్‌ను వర్తింప జేయాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సాక్షాత్తు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తానని ప్రకటించి ప్రస్తుతం నోరు మెదపడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ ఏల నాయకులు శ్రీనివాస్, పోచయ్య, యాదగిరి, హాఫీజా, రమే ష్, పోచమ్మ, రాజయ్యలతో పాటు ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అన్నదానంతో ప్రశంసల వెల్లువ



అన్నదానం చేస్తున్న కొడకంచి కుటుంబ సభ్యులు

**శివ్వంపేట, ఆగస్టు27 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిధి లోని చిన్నగొట్టి ముక్కుల పంచాయితీ పరిధిలోని చాకరిమెట్ల అట వీ ప్రాంతంలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం వెలిసిన విషయం తెలిసిందే. ఈ దేవాలయానికి వివిధ జిల్లాల నుండే కాకుండా రాష్ట్ర రాజధాని నగరం నుండి కూడా ప్రతి రోజు వందలాది మంది భక్తులు హాజరవుతూ పూజ లు చేస్తున్నారు. ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు అన్నదానం, వివిధ అర్చనలు, అభిషేకాలు చేస్తూ మొక్కులు చెల్లిం చుకుంటున్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అధికార పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కొడకంచి శ్రీనివా స్‌గౌడ్, సోదరులు రవీందర్‌గౌడ్, నర్సింహాగౌడ్‌లు దేవాలయానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు. శ్రావణ మాసం మొత్తంలో వారి కుటుంబ సభ్యులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కృష్ణవేణి, రవీందర్‌గౌడ్, మాధవి, నర్సింహాగౌడ్, లతశ్రీలు స్వర్గీయ సత్యాగౌడ్ పేరుపై చాకరిమెట్ల పుణ్యక్షేత్రంలో అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఇది వరకు దేవాలయం అభివృద్ధి నిమిత్తం, భక్తుల సౌకర్యార్థం మంచినీటి కోసం బోర్లు వేయించామన్నారు. శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని వారు అంటున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

**దుబ్బాక, ఆగస్ట్ 27, ప్రభాత వార్త:** దుబ్బాక పట్టణ మండల పరిధిలో ఎమ్మెల్యే రఘునందన్ రావు శనివారం సిడిగాలి పర్యా టన చేస్తు వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శింస్తూ ఆర్థిక సహాయం అందించారు. చిన్న నిజాంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తణీఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, దూలం వెంకట్ గౌడ్, రమేష్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

## క్రీడాకారుడికి అండగా మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న కిక్ బాక్సింగ్ క్రీడాకారుడు ప్రభుకుమార్‌కు అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అండగా నిలిచారు. అమీన్‌పూర్‌కు చెందిన ఎస్కేఎం కిక్ బాక్సింగ్ అకాడమిలో శిక్షణ పొందుతున్న ప్రభుకుమార్ ఇటీవల తమిళనాడులో జరిగిన అందరాష్ట్ర పోటీలలో బంగారు పథకం సాధించారు. వచ్చే నెల 1వ తేదీ నుండి గార్జిలింగో జరుగుతున్న జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుకుమార్‌ను మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ ప్రత్యేకంగా అభినందించారు.సోంత ఖర్చులతో జాతీయ, అంతర్జాతీయ పోటీలకు అండగా నిలుస్తానని హామి ఇచ్చారు.



క్రీడాకారుడిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్

# సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి



బిజెపి సంగ్రామ యాత్రకు తరలివెళ్తున్న బిజెపి శ్రేణులు

## ఛలో వరంగల్‌కు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

**బెజ్జంకి, అగస్టు 27, ప్రభాతవార్త :** వరంగల్ పట్టణంలో నిర్వహించిన బిజెపి 3వ విడత ప్రజా సంగ్రామ ముగింపు యాత్రకు మండలంలోని బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బిజెపి జాతీయ అధ్య క్షులు జెపి నడ్డా విచ్చేస్తుండడంతో మండల బిజెపి నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు కొలిపాక రాజుల అధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అలాగే బిజెపి మండల అధ్యక్షులు దోనె అశోక్ అధ్వర్యంలో బిజెపి శ్రేణులు తరలివెళ్లారు.

## మండల బిఎన్‌ఆర్‌కెఎస్ నూతన కమిటీ

**తొగుట, అగస్టు 27, ప్రభాతవార్త :** బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బల శ్రీశైలం ఆధ్వర్యంలో శనివారం తొగుట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల బిఎన్అర్‌కెఎస్ నూతన అధ్యక్షు లుగా కంచం స్వామి, ఉపాధ్యక్షులుగా బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా చందు, కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా కాసర్ల నర్సింలును ఎన్ను కున్నారు. కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరాజు ఎల్లయ్య,రాములు, యా దగిరిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**రాయపోల్,ఆగస్టు 27 ప్రభాతవార్త:** ఆనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ఉపసర్పంచ్ ఎక్కల మల్లేశం అన్నారు. మంత్రి హరిష్‌రావు, ఎంపీ కొత్తప్రభా కర్‌రెడ్డి, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరిల సహాకారంతో గ్రామానికి చెందిన కిచ్చుగారి కనకయ్యకు 60 వేలు, నామసాని అరుణ్‌కు 48 వేల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా శనివారం గ్రామ నాయ కులతో కలిసి ఉపసర్పంచ్ అందజేసారు. కార్యక్రమంలో నాయకులు నామసాని స్వామి, యాదగిరి గౌడ్, బాల్ నర్సింలు, రాజనర్సింలు, ఆంజనేయులు, మల్లేశం, స్వామి,రాజారాం, కనకయ్య, సందీప్, బిక్షపతి,కొమురవెల్లి, శివులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన దేగల బాల్‌రాజు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ శని వారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలు పుతూ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నిరుపేద కుటుంబాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వీరితో పాటు చెక్కల రాములు, చంద్రయ్య, బోయిని మల్లేశం, మేకల శ్రీనివాస్, తలారి మల్లయ్య, నీరుడు రాజు, మన్నె వెంకటయ్యలు ఉన్నారు.

## చిన్నశంకరంపేటలో వీఆర్ఏల నిరసన

**చిన్నశంకరంపేట,ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ ఏలకు ఇచ్చిన హామీల అమలు చేయాలని వీఆర్ఏల మండల అధ్యక్షు డు గడ్డం మహిపాల్ డిమాండ్ చేశారు. తమ హామిలు అమలు చేయాలని వీఆర్ఏలు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 34వ రోజుకు చెరింది. గడ్డం మైపాల్ మాట్లాడుతూ వీఆర్ఏల జీతాలు పెంచాలని, 55 సంవ త్సరాలు నిండి పైబడిన వారందరికి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, ఆనంద్, అంజయ్య, లచ్చయ్య, దేవరాజ్, జీవన్, నర్సింలు, మల్లేశం, లక్ష్మణ్, సుజాత, మల్లేశం, నర్సింలు, రాజం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు తరలివెళ్ళిన బిజెపి నాయకులు



గజ్వేల్ నుండి తరలివెళ్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):**
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు శనివారం గజ్వేల్ పట్టణం నుండి బిజెపి నాయకులు పెద్దఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, బండారు మహేష్‌లు మాట్లాడుతూ అవినీతి కుటుంబ నిరంకుశ పాలన నుండి విముక్తి కోసం అలుపెరుగని పాదయాత్ర చేసి దిగ్విజయం చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొననున్న బహిరంగ సభకు తరలివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెంద్యాల శ్రీనివాస్, కొలుపుల నరేందర్, తుమ్మల తిరుపతి, మైస విజయ్, కిసాన్‌మోర్చ పట్టణ అధ్యక్షుడు మర్కంటి ఏగొండ, వెంకట్రాంరెడ్డి, సిరిసిల్ల నవీన్, చందు, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):**
వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినెలా అమావాస్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం కీర్తిశేషులు తడక విఠల్‌గుప్త, వీరమణిల జ్ఞాపకార్థం తడక కోటేశ్వర్, వాణి దంపతుల ఆధ్వర్యంలో సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐవిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్‌గుప్త, నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, ప్రతినెలా అమావాస్య రోజు అన్నదానం చేపడుతున్న వాసవి సేవా సమితికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గోలి సంతోష్, గజ్వేల్ పట్టణ ఐవిఎఫ్ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాయకులు కొమురవెళ్ళి ప్రవీణ్‌కు మార్, తోకల విష్ణువర్ధన్‌రెడ్డి, అయిత సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, దూబకుంట లచ్చల్, అత్తెల్లి శ్రీనివాస్, కల్లూరి సత్యనారాయణ, నోముల సంతోష్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్‌ల

## వర్గల్ ఆసుపత్రికి రూ.కోటి 60 లక్షల మంజూరు : జెడ్‌పిటిసి

**వర్గల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, మండల రైతుబందు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వర్గల్ ఆసుపత్రి అభివృద్ధికి సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావులు కట్టుబడి ఉండగా, అభివృద్ధి కోసం రూ.కోటి 60 లక్షలు మంజూరు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాలు అభివృద్ధిని నిర్లక్ష్యం చేయగా, వర్గల్ సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ భవనాల సముదాయం మంజూరు చేయడంతో పాటు త్వరలోనే పనులు ప్రారంభించేందుకు మంత్రి హరీశ్‌రావు చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా వర్గల్ శివారులో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అవుతుండగా నిరుద్యోగ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బిటి రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు అడిగినన్ని నిధులు కేటాయిస్తుండగా నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. 57 ఏళ్ళకే పెన్షన్ మంజూరు చేస్తుండగా, ప్రాజెక్టుల నిర్మాణం, రైతుబందు, రైతుబీమా వంటి పథకాలతో అన్నదాతలు సంతోషంగా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ తదితరులు

ఉన్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలుపై కేంద్రం మొండి వైఖరి అవలంభించినప్పటికీ చివరి గింజ వరకు కొనుగోలు చేసిన సిఎం కెసిఆర్ రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. సిఎం కెసిఆర్ గజ్వేల్ నుండి మరోసారి పోటీ చేయడం ద్వారా దేశంలోనే ఈ ప్రాంతం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ ప్రాంతానికి రైలు రాకతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి దోహదపడుతుందని, దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులకు గజ్వేల్ నడిబొడ్డుగా మారుతుందని వారు వివరించారు. ఈ సమావేశంలో నేతలు అట్ల రాజిరెడ్డి, రాములుగౌడ్, రఘువర్ధన్‌యాదవ్, వెంకటేష్, మల్లేష్, మురళిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాం నర్సింలు, పాషా, స్వామి తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ షేక్ మహబూబ్

## వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

**ఎస్ఐలు షేక్ మహబూబ్, అవుల తిరుపతి రెడ్డి**

**రాయపోల్,ఆగస్టు 27 ప్రభాతవార్త:** కుల మతాలకు అతీతంగా వినాయక చవితి పండగను శాంతియుతంగా జరుపుకో వాలని రాయపోల్ ఎస్ఐ షేక్ మహబూబ్ పేర్కొన్నారు. శనివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని గ్రామాలలో కుల పెద్దలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాటు కోసం ముందస్తుగా పోలీ సుల అనుమతి తప్పని సరిగ్గా తీసుకోవాలన్నారు. అలాగే వద్ద డిజే సౌండ్ బాక్సులు, బాణాసంచా పేల్చడం చేయకూడదని తెలిపారు.నిమజ్జనం రోజు అన్ని గ్రామాల్లోని వినాయక విగ్రహాల ఊరేగింపులో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుపు కోవాలని తెలిపారు. ఏ చిన్న సంఘటన జరిగినా అందుకు ఉత్సవ కమిటీ సభ్యులే పూర్తి బాద్యత వహించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, హనుమండ్ల రాజిరెడ్డి, సతీష్. యూసుఫ్ తదతరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో..**

**బెజ్జంకి, అగస్టు 27, ప్రభాతవార్త :** శాంతియుత వాతావరణంలో వినాయకచవితి పండుగను నిర్వహించుకోవాలని ఎస్ఐ అవుల తిరు పతి అన్నారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో యువజన సం ఘాలు, డీజే అపరేటర్లతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వినాయక మం డపాల వద్ద విధిగా నియమ నిబంధనలు పాటించాలన్నారు. డీజే, లౌడ్ స్పీ కర్లను వినియోగించొద్దన్నారు. నిబంధలను అతిక్రమిస్తే చట్టప రంగా చర్యలు తీస కుంటామన్నారు. వినాయక చవితి నవరాత్రో త్సవాలను శాంతియుతంగా జరు పుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలన్నారు.

## ఫొటోగ్రాఫీలో అక్కన్నపేట వాసికి రాష్ట్ర స్థాయి బహుమతి

**అక్కన్నపేట, ఆగస్టు27, ప్రభాతవార్త**

183వ ప్రపంచ ఫోటోగ్రాఫీ డే ను పురస్కరించుకొని నల్లగొండ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వెడ్డింగ్ క్యాండిడేట్ ఫోటోగ్రాఫీ కాంపిటీషన్ ఇటీవల నిర్వా హించగా ఈ పోటీల్లో అక్కన్నపేట మండలానికి చెందిన చిన్నా ఫోటోస్టూడియో దాసరి కృష్ణకు క్రియేటీవ్,క్యాండిడేట్ ఫోటోకు రాష్ట్ర స్థాయి తృతీయ బహుమతికి ఎంపికయ్యారు.ఈ నేపధ్యంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి "శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మునగల శైలేందర్,సలహదారులు పొన్నం రామకృష్ణ నల్లగొండ జిల్లా ఫోటోగ్రాఫర్‌ల అధ్యక్షులు శ్రీమన్నారాయణ చేతుల మీదగా బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దొంతల శ్రీకాంత్, దాసరి గణేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త**

విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో పోటీతత్వం పెంపొందు తుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు క్రికెట్‌పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న విద్యార్థులను ఆరు టీములుగా ఏర్పాటు చేసి వారికి పోటీలను నిర్వహించారు.ఇందులో మొదటి స్థానం లో పత్రి వెంకటేష్ జట్టు గెలుపొందగా,రెండవ స్థానంలో గంపల మధు జట్టు గెలు పొందింది.ఈ సందర్భంగా మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌గా పత్రి వెంకటేష్‌కు,బెస్ట్ బౌలర్‌గా చెన్నూరు చరణ్,బెస్టు బ్యాట్స్మెన్ ఉదయ్ కిరణ్,బెస్టు క్యాచెస్‌గా రాహుల్, సాదిక్, జీవన్,చరణ్ లను న్యాయనిర్ణీతల కమీటీ ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, సువర్ణలీలరాణీ, రాధా కిషన్,వీరారెడ్డి,రాజేందర్,మార్కండేయ,పంజా రాజమల్లు,సుభాష్, రమేష్, రమాదేవి,రజిత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే

**గుమ్మడిదల, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండల బొంతపల్లి గ్రామంలోని లంబాడి రాజు నాయక్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బొంతపల్లి స్థానిక టీఆర్ఎస్ నాయకులు తెలియజేయడం జరిగింది. ఇట్టి సంఘటన గురించి తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా ఎమ్మెల్యే సోదరుడు గూడె మధుసూదన్‌రెడ్డి ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఇట్టి పదివేల రూపాయలను వారి అన్నగారు లంబాడి లాలూకి అందజేయడం జరగింది. లంబాడి రాజు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి పదివేల రూపాయలు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌరీ శంకర్ గౌడ్, వార్డు సభ్యులు గారెల మల్లేష్, చక్రపాణి, శ్రీనివాస్, చప్పటి మహేష్, నల్ల ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ పాల్గొనడం జరిగింది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెన్నరాజు

## మనువాదుల కుట్రతోనే దళితులపై దాడులు

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు**

**హుస్నాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త**

మనువాదుల కుట్రతోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెన్నరాజు అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సంఘం హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బురుగు కిష్టస్వామి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో దళిత గిరిజనులపై మను వాదులు లైంగిక దాడులు,అత్యాచారాలు,హత్యలకు పాల్పడున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో దాడులు జరిగితే రనున్న రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అ ంబేద్కర్ పోరాట స్పూర్తితో అన్యాయం జరిగిన చోట ఎదురు తిరగాలని దళిత,గిరిజనులకు పిలుపునిచ్చా రు.అంతే కాకుండా దళిత గిరిజ నులపై దాడులు జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురా వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఎర్రల శ్రీనివాస్,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి,సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాజుతో పాటు నాయకులు అనీల్,హరీష్‌బాబు,యాస శ్రీనివాస్,కేడం కనుకయ్య,మైల రమేష్‌తో పాటు తదిరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు27, ప్రభాతవార్త**

విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు మాట్లాడుతూ వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చదువుపై శ్రద్ధపెట్టి చదివి తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్‌తో పాటు న్యాయవాది దీకొండ ప్రవీణ్ తదిరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై బురద చల్లడం సబబు కాదు

**హుస్నాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలోకి వెళ్లిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీతో పాటు పార్టీ నాయకులపై బురద చల్లడం సబబు కాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నియో జకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని విడిచి వెల్లే వారు వెల్లకుండా అసత్య ఆరోపనలు చేయడం పద్దతి కాదని,ఈ ప్రాంతంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ౦డ్రి బొమ్మ వెంకన్న శాసనసభ్యులుగా నియోజకవర్గాని ఎన్నో మంచి పనులు చేశారని,శ్రీరామ్ సైతం ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ చైర్మెన్‌గా పని చేయడంతో పాటు పార్టీ వీడే వరకు శ్రీరామ్ నియోజకవర్గ ఇంచార్జీగా పని చేసిన విషయాలు గుర్తుకు లేవా అని ప్రశ్నించారు.పార్టీ తన కుటుంబాలనికి చేసిన మేలు మరిచి నేడు పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు.రాజకీయం అన్నప్పుడు పార్టీలు మారడం సహజమేనని గతంలో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రవీణ్‌రెడ్డి టిఆర్ఎస్‌లో చేరి ఇటీవల కాంగ్రెస్‌లో చేరగానే భయాందోళనకు గురైన శ్రీరామ్ ఇక్కడ ఎమ్మెల్యే టిక్కెట్టు వసు ౦దో రాదో అని తన అక్క సహాయంతో బిజెపి నుండి టికెట్టు తెచ్చుకోవచ్చని స్వలాభం కోసం పార్టీ మారి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.పార్టీ వీడిన శ్రీరామ్ పార్టీపై ఆరోపనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.బొమ్మ శ్రీరామ్‌తో పార్టీ మారాలనుకునే కాంగ్రెస్ నాయకులు పార్టీ ద్వార గెలిసిన పధవులకు రాజీనామా చేసి వెల్లాలన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు,అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్యతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## వీరభద్రుని ఆలయంలో ముగిసిన సప్త భజన

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**అల్లాదుర్గం, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

అల్లాదుర్గంలోని వీరభద్ర దేవాలయంలో శనివారం నాడు భక్తులతో ఆలయం నిండిపోయింది. వారం రోజుల పాటు ఈ దేవాలయంలో భక్తజన బజన మండలి సభ్యులు తమ భజనలతో సప్త భజన నిర్వ హించారు. శనివారం నాడు మొదలైన ఈ సప్త భజన శనివా రంతో ముగిసింది. శనివారం నాడు స్థానిక భక్తులు, ప్రజలు పెద్దఎత్తున్న తరలివచ్చి ఆలయంలోని వీరభద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమమొక్కులు చెల్లించుకున్నారు.శనివారం మంచిరోజు కావడంతో స్థానిక ప్రజలే కాకుండ చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు సైతం అధికసంఖ్యలో రావడంతో ఆలయ ప్రాం గణమంత భక్తులతో కిటకిటలాడింది. వచ్చిన భక్తులతో పూజారులు తీర్థప్రసాదాలు గావించారు.

## సొంత నిధులతో దేవస్థానం సన్నిధానం నిర్మాణం

**గుమ్మడిదల, ఆగస్టు 27, ప్రభాతవార్త:** దోమడుగు గ్రామ పరిధిలోని నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో నూతన అయ్య ప్పస్వామి గుడి నిర్మాణం కొరకు మొదటి విడతగా స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి 7 లక్షల విలువ చేసే గుడికి అవస రమైన స్టీలు, ఆర్ఎంసి సిమెంట్‌ను అందజేశారు. ఆలయ స్లాబ్ పనులు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా స్థానిక జెడ్పిటీసీ సభ్యులు సిహెచ్ కుమార్ గౌడ్ చేతల మీదుగా కొబ్బరికా య కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, వీరభద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సద్ది విజయభాస్కర్‌రెడ్డి, నల్లవల్లి ఎంపీటీసీ సభ్యులు ఎల్ ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎన్ సుధకార్‌రెడ్డి, ఎం నవీన్‌రెడ్డి, కె శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.



సభకు తరలి వెళ్తున్న నాయకులు

## ప్రజా సంగ్రామ యాత్రకు తరలిన నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త**

శనివారం రోజున హన్మకొండలో జరిగిన మూడో విడత బిజెపి ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు కార్యక్రమానికి హుస్నాబాద్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెల్లారు.ఈ సందర్భంగా భయలు దేరిన వాహనాలకు పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాం త్‌రెడ్డి,బొమ్మ శ్రీరామ్ చక్రవరి ్తలు జెండా ఊపి ప్రారం భించారు. యాత్రకు వెల్లిన వారిలో బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెల్లారు.

## సమిష్టిగా వినాయక నవరాత్రులు జరుపుకోవాలి

**గజ్వేల్ ఎసిపి రమేష్, గడా అధికారి ముత్యంరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న గజ్వేల్ ఎసిపి రమేష్

**గజ్వేల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):**

వినాయక ఉత్సవాలను సమిష్టిగా జరుపుకోవాలని గజ్వేల్ ఎసిపి రమేష్, గడా అధికారి ముత్యంరెడ్డిలు పేర్కొన్నారు. శని వారం వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఐఓసి కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ప్రతిష్ట నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ఆర్గనైజర్లు వినాయక మహోత్సవం సందర్భంగా ఏ సమస్య ఉన్నా వాట్సాప్‌లో మెసేజ్ చేస్తే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అన్ని మతాల వారు కలిసి పండుగలు జరుపుకోవడం సిద్దిపేట జిల్లా లో గొప్ప ఆచారమని తెలిపారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. వినాయకులను ప్రతిష్టించాలనుకునేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ వారి అనుమతితో విద్యుత్ వాడాలన్నారు. వినాయకుని మండపం రోడ్డు పక్కన కానీ, ఖాళీ స్థలంలో కానీ నిర్మించాలని, విగ్రహం యొక్క స్టేజీ కింద ఎలాంటి వస్తువులు ఉంచరా దన్నారు. మండపాల వద్ద తగినంత సంఖ్యలో స్థానిక సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి భక్తులను క్రమబ ద్దీకరించేవిధంగా చూడాలన్నారు. గణేష్ మండపాలను మంచి నాణ్యత కలిగిన వాస్తువులతో ఏర్పాటు చేయాలని, మండపం మూడు వైపులా పాలితిన్ కవర్లతో కప్పాలన్నారు. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఉండకూడదని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలిగించకూడదన్నారు. గణేష్ మండపాల వద్ద తప్పనిసరిగా ముగ్గురు వాలంటీర్లు కాపలా ఉండేలా చూడాలన్నారు. మండపం వద్ద పూజ సమయంలో భక్తుల వాహనాలను సరైన పద్దతిలో పార్కింగ్ చేయాలన్నారు. వినాయక విగ్రహాల కమిటీ మెంబర్లు తమ పేర్లు, అడ్రస్, ఫోన్ నెంబర్లను పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన వదంతులను, పుకార్లను నమ్మరాదని, విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్లు పూర్తి బాధ్యత వహిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించి ఆనం దోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి మాట్లాడుతూ సౌభ్రాతృత్వం, సామరస్యంకు నిలయమైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హిందూ, ముస్లీం, క్రిస్టియన్ అందరూ కలిసి ఐక్యంగా పండుగలు జరుపుకోవడం మన సాంప్రదాయమన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పండుగలు నిర్వహించాలన్నారు. గజ్వేల్ పట్టణ శివారు సంగాపూర్ రోడ్డులో గల బడి చెరువులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నీటి వసతి, లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు జరుపుకుందామని, నిమజ్జనం చేసే ప్రదేశంలో భారీ క్రేన్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్ సీఐ వీరప్రసాద్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సభ్యుడు జాఫర్‌ఖాన్, కొండపాక వైస్ ఎంపిపి దేవి రవీందర్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, మండపాల ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. GUNDUKADI USHA RANI W/o Sri. GUNDUKADI VENKATESH GOUD,** aged about 33 years, Occ: House Wife, R/o H.No.2-14, Veloor Village, Wargal Mandal, Siddipet District, Telangana State, has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. GUNDUKADI USHA RANI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House Bearing H.No.1-82 (Assessment No. 320703700084), admeasuring 258 Sq.yds., or equivalent to 215.72 Sq.mts., (House constructed plinth area 740 Sft.,), Situated at Residential Zone, Block No.I, Veloor Village and Grampanchayath, Wargal Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, M.P.P. Wargal, Z.P.P. Siddipet, Telangana State and bounded by: North: House of P.Baga Goud, South: House of Kummari Muthyalu, East: Road and House of Dandu Anjaiah, West: House of P. Shivalaxmi.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. CHITTURI PADMA W/o Sri. CHITTURI BADRI NARAYANA,** aged about 46 years, Occ: House Wife, R/o H.No.1-62, Veluru Village, Wargal Mandal, Siddipet District, Telangana State., has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. CHITTURI PADMA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House Bearing No.7-26, (Assessment No. 626), (in Gramakantam), admeasuring an area of 358 Sq.yds., or equivalent to 299.33 Sq.mts., (R.C.C. constructed plinth area 756 Sft), Situated at Veluru Village and Grampanchayath, Wargal Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Siddipet, M.P.P. Wargal, Z.P.P. Siddipet, Telangana State and bounded by: North: House of Mallela Anthamma, South: R&B Road, East: House of Molugu Shyamala, West: Open place of Badugu Bal Raju.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని సజ్జారావు పేట తండా, మన్నాపూర్, ఇప్పేపల్లి గ్రామాల్లో లబ్దిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు మోహన్‌రెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు చందర్‌నాయక్, ఈశ్వర్‌రెడ్డి, సురేష్, హబ్సీరాజు, ఎంపిటిసి సభ్యులు, టిఆర్ఎస్ గ్రామాల కమిటి అధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం ముగింపు పూజలు



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావణ మాసం ముగింపును పురస్కరించుకుని శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో నిత్యం భజన, ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటూ వచ్చారు. మండలంలోని హద్నూర్ గామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నిత్యం రాత్రిళ్ల భజన కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపును పురస్కరించుకుని ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు (అన్నదానం) నిర్వహించారు. మండలంలోని మల్గి గ్రామంలో కొండగట్టుపై కొలువున్న శ్రీ నవనాథ్‌సిద్దేశ్వర ఆలయంలో శనివరం ఉదయం ప్రత్యేక పూజలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోని శ్రీ రామబంటు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. మల్గి గ్రామంలో గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు మారుతియాదవ్, ఆలయ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, కమిటి బాధ్యులు భీమన్న, విఠల్,వైద్యనాథ్, జైపాల్‌రెడ్డి, మారుతి, శాంత్‌కుమార్, మహేష్, సాయినాథ్, సందీప్, కార్తీక్, ఆత్మకమిటి డైరెక్టర్ రాజులు పాల్గొన్నారు.

## చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం



రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

**కంగ్టి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని హోబా తాండ గ్రామపంచాయతీపరిధిలోని టోపా తాండ గ్రామానికి తాండ వాసులు ఎన్నో ఎండ్ల నుంచి వాళ్లకు రోడ్డులేక ఇబ్బందిపడుతున్నారు. ఎవరోవచ్చి చేస్తార నో ఉద్దేశ్యంతో ఎదురుచూసిన తాండవాసులు మనకైతే తప్పదనే ఉద్దేశ్యంతో తమవంతుసహాయంగా గ్రామస్తులందరు చందాలువేసుకొని రాజరాం తాండ నుండి టోపా తాండ వరకు రెండు కిలోమీటర్ల రోడ్డును నిర్మించుకుంటున్నారు. ఈ సందర్బంగా తాండ వాసులు మాట్లాడుతూ తమకు అత్యవసరపరిస్థితుల్లో ఎటువేళ్ళలో తోచేది కాదని చూట్టువెళ్లాలంటే కనీసం 10 కిలీమీటర్ల దూరం అయ్యేదని, కేవలం ఇప్పుడు ఈ రోడ్డు పూ ్యన రెండు కిలోమీటర్ల దూరం వస్తుందని వారు చాలా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా మాకు అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ సర్వీస్ కూడా వస్తుందని వారు ఆకాంక్షించారు.

### మంత్రికి మట్టి విగ్రహాన్ని అందజేసిన నాయకులు

**నాగారం ఆగస్టు27,ప్రభాతవార్త :**

పర్యావరణాన్ని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకునికి పూజలు చేయాలని మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ నుండి పలువురు నాయకులు మంత్రి మల్లారెడ్డిని కారా ్యలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.శనివారం కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు సిలసాగరం భాగ్యలక్ష్మి నాగేందర్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ... త్రికరణ శుద్ధితో ఇంటిలోనే మట్టి విగ్రహాన్ని తయారు చేసి మహాగణనాథు నికి పూజలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,నాయకులు,శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

**చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**

**బొంరాస్‌పేట్,ఆగస్టు27ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం నాందార్ పూర్ టీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామకమిటీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్న చంద్రయ్య ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తా లుక అధికారప్రతినిధి టిటి రామునాయక్,కోట్ల యాదగిరి, మ హేందర్‌రెడ్డి, కట్టెల రాములు,సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, అం జిలయ్య, వెంకటయ్య,కృష్ణయ్య,కెసిఆర్,తదితరులు పాల్గొన్నారు.

**విడిభాగాలనూ 20 శాతం డిస్కౌంట్**

విడిభాగాలపై 20శాతం డిస్కౌంట్‌తో వివోసూన్ కేర్ ఇస్తుంది. ఈ మేరకు వివో కంపెనీ ఒ ప్రకటనలో తెలిపింది. సర్వీస్ కొరకు ఎలాంటి లేబర్ ఛార్జీలు లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 650 సర్వీస్ సెంటర్‌లలో అభిస్తుందని తెలిపింది. ఇండియాలోని అన్ని వివో స్మార్ట్ ఫోన్ వినియోగదారుల కోసం సమగ్ర సంరక్షణ ప్రణాళిక ఈ ప్రోగ్రామ్లో భాగంగా వారి హ్యాండ్సెట్లకు లిక్విడ్ డ్యామేజ్ అయిన వివో కస్టమర్లు లేబర్ ఛార్జీ లేకుండా విడిభాగాలపై 20శాతం తగ్గింపుతో సహా అనేక రకాలప్రయో జనాలను ఇస్తుందని తెలిపింది.మాన్ సూన్ కేర్ సర్వీస్ ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉంటుందని తెలిపింది.

# వరంగల్‌కు వంద వాహనాల్లో బిజెపి నాయకులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** వరంగల్‌లో నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పార్టీ అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వరరావు దేశ్‌పాండే ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక వాహనాల్లో శనివారం ఉదయం తరలి వెళ్లారు. ముగింపు కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌లు హాజరవుతున్న విషయం పాఠకులకు విధితమే. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న 100 వాహనాల్లో నాయకులు పార్టీకి, నాయకులకు అనుకూలంగా నినాదలు చేస్తూ తరలిపోయారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, అసెంబ్లి కన్వీనర్ నర్సారెడ్డి, జిల్లా కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు మాణిక్‌రావు,మందుల నాగరాజు,కసిని వాసు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పవన్ ముదిరాజ్, డాక్టర్ రాజు గౌడ్, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి సురేందర్, దళితమోర్చా జిల్లా అధ్యక్షులుఅశ్వంత్, మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు పాపయ్య, నర్సింహారెడ్డి, రవిశంకర్, శ్రీనివాస్, అంబదాస్, రాకేశ్ ఠాకూర్, సందీప్‌గౌడ్, మరెల్లి రవి, సుధాకర్, హర్షవర్ధన్, రాజ నర్సింహాగౌడ్, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌కు వెళుతున్న బిజెపి నాయకుల దృశ్యం

### ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని యాక్సిస్ పాప హోమ్స్ వెల్ఫేర్ అసోసియోషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ద వహించాలని కోరారు. 40సంవత్సరాలు దాటిన తరువాత ప్రతి రోజు నడకతో పాటు సంవత్సరానికి ఒక సారి విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, అసోసియోషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ పాండురంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన సిసిరోడ్లు వేయుటకు 4.85కోట్ల రూపాయలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 2.5కోట్లు, ఇతరముల క్రింద 6.87కోట్ల రూపాయల ప్రతిపాదనతో పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదించారు. కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో ఉన్నటు వంటి విద్యుత్, యుజిడి, నీటి సరఫరా పైప్‌లైన్ల సమస్యలను చైర్మన్ తృష్టికి తీసుకువచ్చి చర్చించడం జరిగింది. వెంటనే చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ వెంటనే అట్టి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత తనతో పాటు కౌన్సిల్ సభ్యులందరికి ఉన్నందున తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించుటకు కృషి చేయవలసిందిగా చైర్మన్ పాండురంగారెడ్డి కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్, వార్డు సభ్యులు, కోఅప్షన్ సభ్యులు, కమీషనర్ సుజాత, తహసీల్దార్ విజయ్‌కుమార్, వెంకటరమణ, చంద్రశేఖర్, ప్రవీణ్, వెంకటరామయ్య, మణికంఠ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### సదాశివపేటలో ఆసరా పింఛన్ల ధృవ పత్రాల పంపిణీ

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య అన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వెల్టూర్‌లో 81మందికి సర్పంచ్ లక్ష్మారెడ్డి, పెద్దాపూర్‌లో 86మందికి సర్పంచ్ బొయిని శ్రీనివాస్, కంబాలపల్లిలో 19మందికి సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, ముభారక్‌పూర్‌లో 40మందికి సర్పంచ్ శ్రావణి, రేజింతల్‌లో 31మందికి సర్పంచ్ తలారి నిర్మల, నాగ్సాన్‌పల్లిలో 7మందికి సర్పంచ్ అన్నెపల్లి లక్ష్మి చంద్రశేఖర్ మండలానికి చెందిన 264మంది లబ్దిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్ ధృవపత్రాలను శనివారం మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ఎంపిడివోలు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 57సంవత్సరాలు నిండిన పేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ఫించన్లు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. కొత్తగా ఆసరా పింఛన్ కార్డులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నారాయణ, ఉపసర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు

**వ్యక్తి దుర్మరణం**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో ఒ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురం దేవాలయ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు (టిఎస్ 15 ఉడి 7939) ఢీకొంది. ప్రమాదంలో వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## అధ్వానంగా మారిన కంగ్టి బస్టాడ్



అపరిశుభ్రంగా మారిన మరుగుదొడ్లు



దుర్వసనగా మారిన మూత్రశాలలు

**కంగ్టి, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలో ప్రభుత్వం ప్రజలపై ఛార్జీల మోతను అధికంగా పెంచి ప్రజల నడ్డీవిరిచేలా చేస్తుందని, ఇది నారాయణఖేడ్ ప్రాంతంనుండి 30 కిలోమీటర్ల దూరంలో గతంలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అధిక వ్యయంతో బస్టాప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్టాండ్ లోపల పరిశుభ్రత పాటించకపోవడంతో, ప్రయాణీకులకు ఎలాంటి వసతులు లేకుండా బస్టాప్ అధ్వానంగా మారిందని కంగ్టి వాసులు, ప్రజలు వాపోతున్నారు. చికటిపడితే చాలు ఇదిఒక నిర్మానుష్యమైన ప్రాంతంగా మారుతుందని, ఇక్కడివచ్చే ప్రయాణీకులకు పరిశుభ్రమైన మరుగుదొడ్లులేక, నీటివసతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కంగ్టి నుంచి ప్రయాణీకులు ఎటువెళ్ళిన 30 కిలోమీటర్లు వరకు బస్టాండ్‌లేక అసౌకర్యలతో పురుషులు, మహిళాలు చాల ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే కంగ్టి బస్టాప్‌కు మరమ్మతులు చేయించి ప్రయాణీకులకు సౌలభ్యంకలిగించాలని వారు ఆవేధన వ్యక్తం చేశారు.



గణేశ ఉత్సవ కమిటిలో మాట్లాడుతున్న డిఎస్‌పి రఘు దృశ్యం

## ప్రశాంతంగా పండగలు జరుపుకోవాలి

**-పీస్ కమిటి సమావేశంలో డిఎస్‌పి రఘు**

**జహీరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో, పరమతస్థులు అభినందించేలా పండగలను జరుపుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని డిఎస్‌పి వి. రఘు పేర్కొన్నారు. బుధవారం నుంచి ప్రారంభంకానున్న గణేశ చవితి పండగను నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూఇంచారు. శనివారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో గణేశ మండపాల నిర్వాహకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా రఘు మాట్లాడుతూ గణేశ మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటి బాధ్యులు పోలీసుల నుంచి విధిగా అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ అధికారుల అనుమతులు పొందాకే విద్యుత్ సరఫరా చేసుకోవాలన్నారు. గణేశ నిమజ్జనం చేసే తేదీలతో పాటు ప్రాంతం, సమయం వివరాలు ముందుగానే తెలపాలని నిర్వాహకులకు సూచించారు. పండగను శాంతియుతంగా జరుపుకునేందుకు పుకార్లను నమ్మవద్దని, మతాలను రెచ్చగొట్టేల ప్రసంగాలు చేయవద్దని హితవు పలికారు. సమావేశంలో ఆర్డీఓ రమేష్‌బాబు, విద్యుత్ శాఖ డిఈ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు దేశ్‌ముఖ్, పట్టణ సీఐ తోట భూపతి, రూరల్ సిఐ భరత్‌కుమార్, పట్టణ ఎస్ఐ కే శ్రీకాంత్, రూరల్ ఎస్ఐ పరమేశ్వర్, పోలీసులు, మండపాల నిర్వాహఖులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం



విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్

**సిర్గాపూర్, ఆగష్టు 27, ప్రభాతవార్త:**

సిర్గాపూర్ మండల పరిధిలోని కడపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులను అవగాహన కార్యక్రమం ఉపాధ్యాయులు పంపించాలి, విద్యార్థులపై నిఘా పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని ఉపాధ్యాయుడు ఎమ్ శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లల్ని మొబైల్ ఫోన్‌కి దూరంగా ఉంచాలన్నారు. మీ పిల్లలు విద్యార్థులు ఇంటి దగ్గర చదువుతున్నారా ఇంకా ఏంచేస్తున్నారు అనే కోణంలో తల్లిదండ్రులు నిఘా పెట్టాలి. ప్రతి నెలకోసారి తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలలో మధ్యన భోజన సదుపాయం కల్గిస్తుంది. ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు అందిస్తుందని ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మేకల శ్రీనివాస్ బృందం, ఎంపీటీసీ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగష్టు 27, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం శ్రావణ మాసం ఆఖరి శనివారం రోజు చెప్పటే మహా పాదయాత్ర బ్రాహ్మణపల్లి నుండి కొండాపూర్ హనుమాన్ ఆలయం వరకు జరిగింది. యాత్రలో కృష్ణాపూర్ గ్రామంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యాత్రల వలన భక్తులు ఆరోగ్యంగ ఉండడంతోపాటు దైవమార్గం, భక్తిమార్గంలో వెళ్తామని తెలిపారు. ఈ యాత్రలో పాల్గొన్న వారందరికి భక్తిశ్రద్ధలతో ఈ యాత్రను కొనసాగించాలని ఎమ్మెల్యే భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, హనుమన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్, ఆగష్టు 27, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం విచ్చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారారెడ్డి భూపాల్‌రెడ్డి కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామానికి 20 లక్షల సిడిపి నిధులతో చర్చి కౌంపౌండ్ వాల్, ఈద్గాకు కౌంపౌండ్ వాల్, బీసీ కమ్యూనిటీ హాల్, ఫార్మేషన్ రోడ్డు హనుమాన్ టెంపుల్ నుండి పెరుమండల్ల కుంట వరకు, నూతనంగా 58 మందికి ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి చెక్కులు 2, సిఎంఆర్ఎఫ్ ద్వారా ప్రతాప్‌రెడ్డి కొడుకు అభిలాష్‌రెడ్డికి 28 వేల రూపాయలు, ఐఐటిలో సీటు సంపాదించిన విఠల్ కుమారుడు స్వాతిక్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ రవీందర్ నాయక్, గ్రామ సర్పంచ్ స్రవంతిపరమేష్, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీపీ తనయులు రమేష్ చౌహన్, వార్డు సభ్యులు ఊరటి పండరి, చింతపల్లి హనుమ గౌడ్, చాకలి జ్ఞానేశ్వర్, బాకం వీరారెడ్డి, నీరుడి ప్రకాష్, మంగలి సంతోష్, బోరంచే విటోబా, హాసిన్, తెరాసాఎస్‌వి అధ్యక్షులు అంజా గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు భూమయ్య, విద్యకమిటీ చైర్మన్ విట్ట గౌడ్, యువత నాయకులు గోవింద్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

### అన్నిదానాలకన్నా రక్తదానం మిన్న

**నారాయణఖేడ్, ఆగష్టు 27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణఖేడ్ లోని డిపోలు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సంస్థ ఎండి సజ్జనార్ పిలుపు మేరకు రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్‌లో డిపో మేనేజర్ భక్షినాయక్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజన్ కూడా రక్తదానం చేశారు. ఆర్టీసీ సంస్థలో పనిచేసే అధికారులు, సిబ్బంది, యువతతో పాటు రక్తదాతలు సమూహం గ్రూపు వ్యవస్థాపకులు ముజ్జు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎం, ముజ్జు లు మాట్లాడుతూ రక్తదానం ప్రమాదంలో ఉన్న మర్కొరి ప్రాణాలు కాపాడుతుందని అన్నారు. రక్తదానం చేసి రక్తదాతలు కావాలి అన్నారు. ఈ శిబిరంలో 21 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, మార్కెటింగ్ సెల్ ఇంఛార్జ్ డి పాండు, వైద్యులు శ్రీరంగ, ల్యాబ్ టెక్నిషియన్ రాజేష్, ఆసుపత్రి సిబ్బంది స్వప్నలత, సత్యనారాయణ, జగన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వీరభద్రేశ్వరుడిని దర్శించుకుంటున్న భక్తులు

### వీరభద్రేశ్వరుడి సన్నిధిలో భక్తుల సందడి

**రాయికోడ్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాయికోడ్‌లో కొలువున్న భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వరుడి ఆలయం శనివారం భక్తులతో కోలాహలంగా మారింది. పవిత్ర శ్రావణమాసం ముగింపు రోజు కావడంతో పాటు పొలాల అమావాస్య కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో శనివారం తెల్లవారు జాము అర్చకులు వీరు స్వామి, జె బస్వరాజ్‌స్వామి, శివకుమార్ స్వామి, టిబస్వరాజ్ స్వామి, రుద్రయ్య స్వామి, ఏ బస్వరాజ్ స్వామిలు అమ్మవారితో కొలువున్న స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని రంగురంగు పూలతో అందంగా ముస్తాబు చేశారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

### పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



పెన్షన్ పత్రాలు అందజేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**పుల్కల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను శనివారం టిఆర్ఎస్ నాయకులు పంపిణి చేశారు. మండలంలోని గంగోజిపేట గ్రామంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శివకుమర్ ఆధ్వర్యంలో అబ్దిదారులకు పత్రాలను అందచేశారు. కార్యక్రమం లో జిల్లా ఎస్‌సీ,ఎస్టీ అట్రాసిటి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు కాశప్ప, ఇమ్మయ్య, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మాణిక్‌రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు ప్రసాద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పాలాభిషేకం

**పుల్కల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ సుప్రీం కోర్టు గౌరవిస్తూ శనివారం ఉమ్మడి పుల్కల్ మండల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పుల్కల్‌లో జర్నలిస్టులు సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సిఎం కేసిఆర్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పుల్కల్ మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**తహసీల్దార్ ప్రేమ్‌కుమార్**



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

**జహీరాబాద్(మొగుడంపల్లి), ఆగస్టు 27, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేసే రెవిన్యూ సభలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మొగుడంపల్లి మండల తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ సూచించారు. శనివారం మొగుడంపల్లి మండలంలోని గోపన్‌పల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యవసాయ భూముల విషయంలో, రెవిన్యూ పరమైన సమస్యలు ఉంటే సదస్సు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ సీతారామరెడ్డి, ఎంపిటిసి సభ్యులు రామచందర్, మాజీ ఎంపిటిసి సభ్యులు లక్ష్మయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షకు 4 సెంటర్లు ఏర్పాటు

**పెద్దేముల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

పోలీస్ కానిస్టెబుల్ రిక్రూట్‌మెంట్ ప్రాథమిక పరిక్షకు విద్యార్థులు నిమిషము ఆలస్యమైన లోపలికి అనుమతించబడదని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్రాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్బంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పరిక్ష నిర్వహింపబడుతుందని,అభ్యర్థులు ఒక గంట ముందే పరిక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. జూనియర్ కళాశాలలో (192), జిల్లా పరిషత్ పాఠశాల బాలుర(192), జిల్లా పరిషత్ పాఠశాల బాలికల(192),మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో (144) మంది పరిక్షకు హజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరిక్షను ప్రశాంత వాతవరణంలో రాయాలని, గోరింటాకు పెట్టుకుంటే బయోమెట్రిక్ అటెండెన్స్ రాదని అన్నారు. అభ్యర్థులు పరిక్ష హల్ టికెట్, బాల్‌పెన్ మాత్రమే తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. హల్ టికెట్‌పై పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకొని రావాలని, లేనిచో హల్‌లోనికి అనుమతించబడదని అన్నారు. పరిక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**ఈటీ మనీ ఇండియా ఇన్వెస్టర్ పర్సనాలిటీ రిపోర్ట్**

ఇండియా అతిపెద్ద మ్యూచువల్ ఫండ్స్ యాప్లలో ఒకటైన ఈటీ మనీ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇన్వెస్ట్మంట్ అడ్వైజరీ ప్లాట్ఫారమ్ అనడంలో సదేహంలేదు లక్షలాది మంది పెట్టుబడిదారుల మనస్సులు దోచుకున్న ఈ సంస్థ ఇండియా ఇన్వె స్ట్మంట్ పర్సనాలిటీ రిపోర్ట 2022 పేరుతో నివేదికను విడుదల చేసింది. ఇన్వెస్టర్ పర్సనాలిటీ అసెస్మెంట్ రిస్క్ టాలరెన్స్ నష్టం గురించి ఆలోచనలు ఆర్థిక నైపుణ్యం ఓవర్ కాన్ఫిడెన్స్ స్థాయి ఇలా నాలుగు కీలక పరిమితులపై అంచనా వేసి భారతీయ పెట్టుబడిదారులతో ఎక్కువ మంది స్ట్రాటజైజర్లు ఉన్నారని నివేదిక వెల్లడించింది.